# విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చూడాలి



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

4లో

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 15, ఫిబ్రవరి 2025
8 పేజీలు




- రంగంలోకి పీవో రాహుల్
- విద్యా సంస్థల్లో మాస్టర్ ప్లాన్
- విద్య,ఉద్యోగ సమాచారంపై ఫ్లెక్సీలు
- పీవో చర్యలతో సత్ఫలితాలు

## గిరి బిడ్డల భవిష్యత్తుకై ...!

# కెరీర్ గైడెన్స్‌కు శ్రీకారం

భద్రాచలం ఐటిడిఏ, సూర్య (మేజర్ న్యూస్)- గిరిజన విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న గిరి బిడ్డల ఉన్నతికై భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ తనదైన శైలిలో మాస్టర్ ప్లాన్ రూపొందించి అమలు చేస్తున్నారు. విద్యా ప్రమాణాలపై ఇప్పటికే పుస్తకాల రూపకల్పన, టీచర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు, మాతృభాషపై పట్టు కోసం రకరకాల సమాలోచనలు జరిపి సత్ఫలితాలను సాధించిన ఐటీడీఏ పీవో బి.రాహుల్ గిరిజన విద్యా సంస్థల్లో మరో నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేస్తున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవటంలో వైఫల్యం చెందుతున్నారని భావించిన పిఓ వారికి కెరీర్ గైడెన్స్ పై అవగాహన ఇచ్చే కార్యక్రమానికి పూనుకున్నారు. టెన్త్,ఇంటర్,డిగ్రీ తర్వాత ఏ ఏ కోర్సులు చదవవచ్చు, వాటి వల్ల ప్రయోజనం ఏమిటి, ఉద్యోగ, ఉపాధి సౌకర్యాలపై సమాచారం తో కూడిన ఫ్లెక్సీలను గిరిజన విద్యా సంస్థల్లో పెట్టి గిరి బిడ్డలకు కెరీర్ గైడెన్స్ పై పూర్తి సమాచారం అందించే ప్రయత్నానికి పిఓ నడుం బిగించారు.

2లో



- ఇద్దరు కార్మికులు మృతి
- ఆరుగురికి తీవ్ర గాయాలు
- అధిక లోడుతో టైర్లు పేలి ఘటన

## గ్రానైట్ అధిక లోడుతో వెళ్తున్న

# డీసీఎం బోల్తా..

ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 14 : ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రానికి - సమీపంలో ఖమ్మం కోదాడ జాతీయ రహదారి మూలమలుపు వద్ద శుక్రవారం గ్రానైట్ బండల లోడుతో వెళుతున్న డీసీఎం వ్యాన్ బోల్తా పడడంతో ఇద్దరు కార్మికులు మృతి చెందారు.వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మరో ఆరుగురికి తీవ్ర గాయాల య్యాయి. ముదిగొండ మండలం గోకినేనిపల్లిలోని గ్రానైట్ ఫ్యాక్టరీ నుంచి గ్రానైట్ లోడు వేసుకుని, ఖమ్మం వస్తుండగా ముదిగొండ సమీపంలోని మూలమలుపు వద్దకు రాగానే డీసీఎం వ్యాన్ టైర్లు పేలిపోయాయి. దీంతో అదుపు తప్పి, డీసీఎం వ్యాన్ బోల్తా పడింది. దీంతో అందులో ఉన్న కార్మికులపై గ్రానైట్ రాళ్లు మీద పడడంతో గుండాల మండలం కొమరారం గ్రామానికి చెందిన బాణోత్ హేస్సేన్ (30), డోర్నకల్ మండలం అన్నారం గ్రామానికి చెందిన గుగులోత్ వీరన్న ( 28) అక్కడికక్కడే చనిపోయారు. మరో ఆరుగురికి తీవ్ర గాయాల య్యాయి. క్షతగాత్రులను ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

2లో



## కిష్టారం గ్రామస్థుల అర్ధనగ్న ప్రదర్శన

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : ఐదు రోజులుగా తమకు పునరావాసం కల్పించాలని, లేదంటే సైలోబంకర్ను తొలగించాలంటూ మండలంలోని కిష్టారం గ్రామస్థులు శాంతియుతంగా ధర్నా చేస్తున్నారు. నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామంలోని జాతీయ రహదారిపై అంబేద్కర్ నగర్, బీసీ కాలనీ వాసులు అర్ధనగ్న ప్రదర్శన, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అరగంట తర్వాత సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకోగా గ్రామస్థులతో వాగ్వివాదం చోటుచేసుకుంది.

2లో

# విధుల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించాలి
- కలెక్టరేట్లో నూతన చాంబర్ లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

7లో









డ్వాక్రా మహిళలకు గ్రామ దీపిక

# దుర్గారావు కుచ్చు టోపీ

స్వయం సహాయక సంఘం సొమ్ము సుమారు రూ 27 లక్షలు స్వాహా

గ్రామదీపిక వ్యవసాయ భూమిలో జెండా పాతిన డ్వాక్రా మహిళలు

2లో

# గిరి బిడ్డల భవిష్యత్తుకై ...! కెరీర్ గైడెన్స్‌కు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి



భద్రాచలం పట్టణంలోని ఏజీహెచ్ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ఐటిడిఏ పిఓ బి.రాహుల్ లాంఛనంగా ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తాము ప్రభుత్వ కొలువులు ఎలా సాధించామో ఈ సందర్భంగా వారి అనుభవాలను బాల బాలికలకు ప్రత్యక్షంగా వివరించారు. విద్యార్థినిలు భవిష్యత్తులో వారు ఏ ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో వారి మాటల్లో అధికారులకు తెలియజేశారు. కొందరు విద్యార్థులు కలెక్టర్ ఉద్యోగం చేస్తానని తెలుపగా ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగం సాధించడానికి ఎటువంటి సాధన చేయాలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ విపులంగా విద్యార్థినులకు వివరించారు.

### గిరి బిడ్డలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి- ఐటీడీఏ పీవో రాహుల్

గిరిజన విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న బాలబాలికలు తమ తమ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసి, తదుపరి కోర్సులు ఏమి చదివితే ఎటువంటి ప్రయోజనం ఉంటుందన్న ఆలోచనకు రావాలని, అందుకు తగ్గ ఎంపిక చేసుకొని విద్యలో రాణించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ పిలుపునిచ్చారు. కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతి గిరిజన పాఠశాల, కళాశాలలో విద్య,ఉద్యోగ సమాచారం కోసం ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో పూర్తి సమాచారం ఉంటుందని ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని దీన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా విద్యా సంస్థల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా సంస్థల్లో పని చేస్తున్న టీచర్లు, లెక్చరర్లు, ప్రిన్సిపాల్ బాలబాలికల్లో అంతరంగతంగా దాగివున్న టాలెంట్ ను గుర్తించి వారిలో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, తదుపరి కోర్సులపై వారికి పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ఇందులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వెల్లడించారు. తల్లిదండ్రులకు సరైన అవగాహన లేకున్నా.. టీచర్లు బాల బాలికల విద్యా ప్రమాణాలను బట్టి సరైన అంచనా వేసి వారికి చక్కని సూచనలు చేయాలని కోరారు. టీచర్లు, లెక్చరర్లు సమయపాలన పాటించాలని, స్టడీ అవర్స్ కచ్చితంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు. వివిధ మండలాల్లో పనిచేస్తున్న తహసిల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు గిరిజన విద్యా సంస్థలను సందర్శించి పిల్లలకు కెరీర్ గైడెన్స్ పై మరింత అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈనెల 23న ప్రతిభ ప్రోత్సాహక పరీక్ష నిర్వహిస్తున్నట్లు పిఓ తెలిపారు. ప్రతి స్కూల్ నుంచి అయిదుగురు పిల్లలను ఎంపిక చేసి ఈ ప్రతిభ ప్రోత్సాహక పరీక్షకు పంపించాలని కోరారు. పదోతరగతి, ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో గిరిజన విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు అంకితభావంతో విధులు నిర్వహించాలని తద్వారా ఉత్తీర్ణత శాతం పెంచాలని పిఓ సూచించారు. ప్రతి మండలంలో తాసిల్దార్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు పాల్గొనేలా బాల బాలికలను సమీకరించి కెరీర్ గైడెన్స్ ను విజయవంతంగా నిర్వహించాలని పిఓ సూచించారు. వివిధ ఉద్యోగులచే వారు ఎలా ఉద్యోగం సంపాదించారు...? దానివల్ల కలిగిన ప్రయోజనం పిల్లలకు అర్థమయ్యేలా మోటివేషన్ క్లాసులు ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫే ర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్లు, ఏటిడివో లు వివిధ శాఖల నుండి వచ్చిన అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము



**పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో శుక్రవారంను పురస్కరించుకొని అమ్మవారికి పంచామృతములతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించారు. అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం, పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, భక్తులు, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# గ్రానైట్ అధిక లోడుతో వెళ్తున్న డీసీఎం బోల్తా

మొదటి పేజీ తరువాయి



అధిక లోడు వల్లనే ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. లోడు ఎక్కువకావడంతో టైర్లు పేలిపోయాయని అంటున్నారు. రోడ్డుపై క్షతగాత్రులు చెల్లా చెదురుగా పడిపోయారు. గ్రానైట్ రాళ్లు కూడా రోడ్డులో కూలీల మీద పడ్డాయి. ముదిగొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి

డీసీఎం వ్యాన్ బోల్తా పడి, ఇద్దరు కార్మికులు మృతి చెందిన ఘటన పట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగ్రాతులకు మెరుగైన చికిత్స అందించాలని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల వైద్యులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ప్రకటించారు.

# గాంధీభవన్ కాంగ్రెస్ కుల గణన పవర్ ప్రజెంటేషన్

### పాల్గొన్న ఇల్లందు నియోజకవర్గ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** హైదరాబాదు గాంధీభవన్ లోని ప్రకాశం హాల్ లో శుక్రవారం టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరగనున్న కులగనన , ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఏఐసిసి రాష్ట్ర ఇంచార్జి దీపా దాస్ మున్షి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ పాల్గొన్న ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చీఫ్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కుల గణన ఎస్సీ వర్గీకరణ పై పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇల్లందు నియోజకవర్గము నుండి ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఇల్లందు టౌన్ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఇల్లందు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పులి సైదులు, గార్ల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ధనియాకుల రామారావు, కారేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కిష్టారం గ్రామస్థుల అర్ధనగ్న ప్రదర్శన

మొదటి పేజీ తరువాయి

కొత్తగూడెం ఏరియా జీఎం స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతే రాస్తారోకోను విరమిస్తామని గ్రామస్థులు భీష్మించుకుకూర్చున్నారు. గ్రామస్థులతో ఫోన్ ద్వారా జీఎం మాట్లాడిన తర్వాత రాస్తారోకోను విరమించి శిబిరం వద్ద చేరుకున్నారు. సత్తుపల్లి పట్టణ సీఐతో పాటు కిష్టారం ఓసీ పీవో ఎంవీ.నరసింహారావు శిభిరంలో గ్రామస్థులతో మాట్లాడారు. పీవో మాట్లాడుతూ మీ సమస్య జఠిలమైంది కనుక ఆందోళన చేస్తున్నారని, మీ సమస్యలను సంస్థ సీఎండీ దృష్టికి తీసుకెళ్లామని, అప్పటి వరకు సైలో బంకర్ పనులను అడ్డుకోవద్దని, స్పష్టమైన హామీ, శాశ్విత పరిష్కారం సంస్థ ఆలోచనలో ఉందని, అప్పటివరకు ఆందోళన చేయవద్దని హామీ ఇచ్చారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగా సీతారాములు, కంచర్ల చంద్రశేఖర్

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని ఎన్‌కే నగర్‌లో మాజీ ఎంపీపీ శాంతి–సీతారాం అన్నయ్య కుమారుడు శ్రీకాంత్ వెడ్స్ సిరిపూజ వివాహ వేడుకకు టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల. చంద్రశేఖర్, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండ్ .కరీంపాషా, మాజీ ఏఎంసి చైర్మన్ భుక్యా రాంబాబు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు, సుజాతనగర్ ఓబీసీ అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు గొల్ల శ్రీను, విజయ్, రమేష్, బండి.భాస్కర్,కే వి ,చందూ, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## బజరంగదళ్ ఆధ్వర్యంలో అమర వీరులకు నివాళులు




**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్‌న్యూస్)–** ఫిబ్రవరి 14 వీర జవాన్ దివాస్ సందర్భంగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో అమర వీరుల స్థూపం వద్ద 2019 పుల్వామా ఘటనలో అమరులైన జవానులకి బజరంగదళ్ జిల్లా అధ్యక్షుడు మెరుగు చింటేశ్వర్ శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింటూ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన జవాన్ లని గుర్తు చేసుకోవాలన్నారు. పాశ్చాత్య సంస్కృతి విడనాడాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ జిల్లా సాహసంయోజక్ కుశన సాగర్, కొత్తగూడెం ప్రఖండ బజరంగ్దళ్ సంయోజక్ ముచ్చకోర్తి కిరణ్, కొత్తగూడెం ప్రఖండ బజరంగ్దళ్ సాహసంయోజక సన్నీ సాహూ, వరుణ్, మహేష్, నరేష్, బజరంగ్దళ్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు గ్రామ దీపిక దుర్గారావు కుచ్చు టోపీ

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండలంలోని కరివారిగూడెం గ్రామానికి చెందిన గ్రామ దీపిక గరిడి దుర్గారావు కు చెందిన వ్యవసాయ భూమిలో స్వయం సహాయక సంఘం మహిళలు జెండాలు పాతారు.సుమారు 7నెలల ముందు గ్రామంలోని 7 డ్వాక్రా గ్రూపు మహిళలకు సంబందించిన సుమారు 27లక్షల రూపాయల డబ్బులు కాజేసి పరారయ్యడు.డ్వాక్రా మహిళలను నమ్మించి మోసం చేయడంతొ అ డ్వాక్రా మహిళలు జూలూరుపాడు ఐకెపి కార్యాలయం ఎదుట తమకు న్యాయం చెయ్యాలని ధర్నా నిర్వహించారు.డ్వాక్రా మహిళలకు న్యాయం చేస్తామని జిల్లా ఐకెపి అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.నెలలు గడుస్తున్నా యంత్రాంగం న్యాయం చేయక పోవడంతో డ్వాక్రా మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామ దీపిక దుర్గారావుకు చెందిన వ్యవసాయ భూమిలో ఆందోళన నిర్వహించి జెండాలు పాతారు.జిల్లా యంత్రాంగం,మండల ఇందిరా క్రాంతి పథకం(ఐకెపి)అధికారులు తమకు న్యాయం జరిగేలా వ్యవహరించడం లేదని డ్వాక్రా మహిళల వాపోతున్నారు.పొదుపు డబ్బులు,బ్యాంకులో కట్టాల్సిన అప్పు సొమ్మును గ్రామదీపిక దుర్గారావు మూడు సంవత్సరాలుగా కట్టకపోయినా జిల్లా,మండల యంత్రాంగం చూసీ చూడనట్లు వ్యవహరించినట్లు మహిళలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఐకెపి అధికారుల బాధ్యత రాహిత్యమే డ్వాక్రా మహిళలు నష్టపోవడానికి కారణమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఏడు నెలల క్రితమే డ్వాక్రా మహిళల సొమ్ముతో ఉడయించిన ఉదంతం వెలుగులోకి వచ్చినా...సంబంధితశాఖ జిల్లా అధికారులు ఇప్పటివరకు కనీస చర్యలు చేపట్టలేదనే విమర్శలు ప్రజలనుంచి వస్తున్నాయి.తమకు న్యాయం చేయాలని బాధిత మహిళలు కోరుతున్నారు.

సూర్య
www.suryaa.com

శనివారం 15, ఫిబ్రవరి 2025

# ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం క్యాలెండర్, రిపోర్టర్స్ చార్ట్ ఆవిష్కరణ

### జర్నలిస్టులు అంకిత భావంతో పనిచేయాలి

### తమ వృత్తికి మంచి పేరు తెచ్చుకోవాలి..ఆదర్శంగా నిలవాలి...

### భద్రాచలం ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్




**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) –** పాత్రికేయులు సమాజ శ్రేయస్సు కోసం అంకితభా వంతో పనిచేయాలని, తమ వృత్తికి మంచి పేరు తెచ్చుకోవాలని, భద్రాచలం అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం 2025 నూతన సంవత్సర క్యాలెండర్, ప్రెస్ క్లబ్ రిపోర్టర్స్ లిస్ట్ చార్ట్ ను ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశం లో మూల స్తంభాలుగా ఉన్న జర్నలిస్టులు నిబద్ధత కలిగి పనిచేస్తూ జర్నలిజం వృత్తిలో ఉన్నత శిఖరాల ఎత్తుకు ఎదగాలని సమాజంలో జర్నలిస్టులు పలువురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. జర్నలిస్టులు ప్రజలకు చెవులు కండ్ల వంటి వారిని వీరు లేని సమాజాన్ని ఊహించలేమని, ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్లను ఆలోచింపజేస్తుందని, అందుకే పత్రికలను పోర్త్ ఎస్టేట్ గా పిలుస్తారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రచార మాధ్యమాలపైఉందని, ప్రజలకు పాత్రికేయుల మధ్య అవినాభావ సంబంధం కలిగి ఉంటుందని,ప్రజలకు అటు ప్రభుత్వాలకు వారధిగా ఉంటు జర్నలిస్టులు సేకరించే వార్తలు సమాజానికి మేలు చేసే విధంగా ఉండాలనిఅన్నారు.పోలీస్ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుక వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఏ.ఎస్.పి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా శనివారం మనం రిపోర్టర్ కృష్ణ పై జరిగిన దాడిని ఖండిస్తూ చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఏఎస్ పిని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు బి,వి రమణారెడ్డి, ఉపాధ్యక్షులు సోములగిరి ప్రసాద్, కోశాధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ సలహాదారులు కుప్పల నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ పోకల శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కాట సత్యం సూర్య దినపత్రిక, భద్రాచలం ఆర్సి, ఎర్రంశెట్టి కృష్ణ మనం భద్రాచలం ఆర్‌సి, శ్రీ శ్రీ వార్త, క్లబ్ సభ్యులు బంధు కిరణ్, రామకృష్ణ,దుర్గా రెడ్డి, జగన్, మున్నా, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఎస్సీ గర్ల్స్ హాస్టల్ గోడ నిర్మాణం పూర్తి చేయాలి

### వసతి గృహ సమస్యలు పరిష్కరించాలి -ఎంఎంఎస్ డిమాండ్..



**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) –** భద్రాచలం నియోజకవర్గ హెడ్ క్వార్టర్‌లో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహంలోని ప్రహరీ గోడ కూలి నెలలు కడుస్తున్న ప్రభుత్వం ప్రహరీ గోడ నిర్మించకపోవడం షెడ్యూల్ కులాల విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తేటతెల్లమవుతుందని మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, మాదిగ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు చిట్యాల రజిత మాదిగలు అన్నారు. ఎస్సీ గర్ల్స్ హాస్టల్ పట్ల ప్రభుత్వం చవితి తల్లి ప్రేమ చూపిస్తుందని పేర్కొన్నారు. హాస్టల్ వార్డెన్ కంటే తమ భర్తల పెత్తనం ఎక్కువైందని, ప్రభుత్వం భార్యలకు ఉద్యోగాలు ఇస్తే భర్తలు మెయింటెనెన్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీగర్ల్స్ హాస్టల్‌లో శుభ్రత లోపించిందని, కాలువలల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తచెదారంతోనిండి దర్శనమిస్తున్నాయన్నారు. బాత్రూంలు సరిపడా లేకపోవడం వలన విద్యార్థినిలు చెప్పుకోలేని విధంగా మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని, హాస్టల్ గోడలు కూలిపోవడం వల్ల ఎప్పుడు ఏం జరుగుతుందో అనే భయందోలనాలో విద్యార్థినీలు ఉన్నారన్నారు. ఎస్సీ గర్ల్స్ హాస్టల్ పట్ల సోషల్ వెల్ఫేర్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన గర్ల్స్ హాస్టల్ వార్డెన్ల భర్తల పెత్తనం ఎక్కువైందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గర్ల్స్ హాస్టల్ ప్రహరీ గోడలు తక్షణమే నిర్మించి విద్యార్థినిలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహజన మహిళా సమైక్య మాదిగ మహిళా సమాఖ్య ల ఆధ్వర్యంలో దశలవారి పోరాటం నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి, జిల్లా కార్యదర్శి కొప్పుల నాగమణి మాదిగ, గద్దల కృష్ణవేణి మాదిగ, జ్యోతి, దీవెన, తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత సంఘ నూతన అధ్యక్షుడిగా ఆరేపల్లి వెంకటేష్ గౌడ్



**అశ్వారావుపేట సూర్య (మేజర్‌న్యూస్) –** అశ్వారావుపేట కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష ఎన్నికలలో ఎన్నికలో అధ్యక్షుడిగా ఆరేపల్లి వెంకటేష్‌గౌడ్ (గోవింద్), కార్యదర్శిగా మోర్ల దుర్గారావుగౌడ్, ఉపాధ్యక్షుడిగా ఆరేపల్లి రామగౌడ్‌ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఆరేపల్లి గోవింద్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన అవకాశాన్ని పెద్దల సహకారంతో, తోటి సభ్యుల సహకారంతో కలిసి పని చేస్తానని, తమ సంఘం పరిధిలో ఉన్న కల్లు గీత వృత్తి దారులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అమలకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా పట్టణ గౌడ పెద్దలు మాట్లాడుతూ కల్లుగీత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉంటే తమ నూతన అధ్యక్షుడికి తెలియజేయాలని కోరారు, పట్టణంలో తాటి చెట్లు కనుమరుగవుతున్న నేపథ్యంలో కల్లుగీత వృత్తిదారులకు ప్రభుత్వం తాటి చెట్లు పెంచుకోవడానికి స్థలం కేటాయించాలని, అలాగే 50 సంవత్సరాలు దాటిన కల్లుగీత వృత్తిదారులకు పెన్షన్ అమలు చేయాలని, చెట్టు మీద నుండి కింద పడ్డ కల్లుగీత వృత్తిదారులకు హాస్పటల్‌కి అయ్యే ఖర్చు, సహజ మరణంకి కూడా బీమా కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట పట్టణ గౌడ పెద్దలు ఆరేపల్లి సాంబశివరావు, నాయుడు శ్రీను, ఆరేపల్లి సత్యనారాయణ, ఆరేపల్లి కొండయ్య, బుర్ర నాగరాజు, పి మురళి, బి అంజయ్య, బి వెంకన్న బాబు, కల్లుగీత వృత్తిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** ఫిబ్రవరి 18న హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టిన గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభ పోస్టర్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సత్యవరపు జగదీష్ ఆవిష్కరించి పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు శివగాని వెంకటరెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో జరుగుతుందని ఈ సభకు జిల్లా నుండి ఆర్ఎంపి, పిఎంపి, సిపిలు భారీగా తరలివచ్చి ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి టి కృష్ణారావు, వేల్పుల సత్యనారాయణ, ఎస్ చంద్రశేఖర్, ప్రేమ్ సాగర్, ఎంజి శంకరం, ఎస్‌కె సిలారు, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోటారు కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి –ఐఎఫ్ టియు




**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)–** మోటారు కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి. రాసుద్దీన్, సింగరేణి కాంగ్రెస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీదేవి ట్రాన్స్పోర్ట్ ఆవరణలో మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల అందర్నీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనేక తదితర డిమాండ్ల సాధనకై ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఈ కార్యక్రమానికి సంఘటిత కార్మికులందరు భారీ ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని కేంద్ర ప్రభుత్వం 28 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోడ్ లుగా చేసిన చట్టాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రమేష్, బాలు, మోరి వెంకటేశ్వర్లు, జగన్, అశోక్, కృష్ణ, రాము, బిక్షం, తదితరులు పాల్గన్నారు.

# తునికాకు ప్రూనింగ్ పనులను ప్రారంభించాలి

### ఆదివాసి, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఫారెస్ట్ కార్యాలయం ఎదుట ధర్నా




**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులకు, అడవి పై జీవిస్తున్న వారికీ రెండొవ పంటగా ఉన్న తునికాకు టెండర్లను ఆహ్వానించి ప్రూనింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఇల్లందు మండల కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందు అటవీ రేంజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి,వ్యవసాయ కార్మిక సంఘం, ఆదివాసీ గిరిజన సంఘం ఇల్లందు మండల కార్యదర్శులు ఆలేటి కిరణ్, కొడెం బోస్ మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు నెలలు గడుస్తున్నా టెండర్లు పిలవకుండా, ప్రూనింగ్ పనులు చేపట్టకుండా కాలయాపన చేయడం వలన గిరిజనులు నష్టపోతున్నారని వారు అన్నారు. వేసవి కాలంలో రెండొవ పంటగా తునికాకు కార్మికులకు ఆర్థిక వెసులు బాటును ఇస్తున్న తునికాకు సేకరణ పై నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు.ఈ పాటికి ప్రూనింగ్ పనులు ప్రారంభం కావాల్సిందని,నిర్లక్ష్యం కారణంగా ఇంత వరకు టెండర్లను పిలవకపోవడం వెనక ఆంతర్యం ఏమిటనివారు ప్రశ్నించారు. జీవనోపాధిగా ఉన్న తునికాకు పనులు పనులను ప్రారంభించాలని, పెండింగ్ బోనస్ ను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా లో మన్నెం మోహన్ రావు, తాళ్లూరి కృష్ణ, వజ్జా సురేష్, రాజమౌళి, ఆర్బిజె రాజు, తాండ్ర కాంత, కౌసల్య, అమ్మి,వెంకన్న,వీరభద్రం భీముడు, సంతోష, మంగ, భవాని, సోమ్లా, నాగమణి,పుల్లమ్మ, మూడ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ యం ఎల్ ఏ మెచ్చా నాగేశ్వరరావు..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –** సీనియర్ ఆర్ఎంపీ వైద్యులు, స్వర్గీయ పరాంకుశం బాలకృష్ణ మనవడు, గ్రామీణ వైద్యులు పరాంకుశం తాండవ కృష్ణ కృష్ణవేణి దంపతుల తనయుడు చైతన్య రిసెప్షన్ వేడుక స్థానిక వినాయక ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ క్రమంలోనే వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, దారా జనార్ధన్, మైనార్టీ నాయకుల అబ్దుల్ జిన్నా,పాకనాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపిఓ



**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) -** అశ్వారావుపేట ఐసిడిఎస్ సిడిపిఓ ముత్తయ్య శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. మండలంలోని గుర్రాలచెరువు, మారుతీనగర్ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన ఆమె కేంద్రాలలోని పిల్లల హాజరుశాతం, రికార్డులను పరిశీలించారు. అదే విధంగా కేంద్రాలలో గల స్టాక్ వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పిల్లల హాజరుశాతం పెంచాలని, పోషణ లోపంతో ఎవరైనా చిన్నారులు ఉంటే గుర్తించి తెలియజేయాలన్నారు. నిర్దేశించిన మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని పేర్కొన్నారు. అనంతరం కేంద్రాలలో గల స్టాక్ వివరాలపై ఆరా తీసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మ హత్య



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)-** గత ఏడాది కాలంగా ఎటువంటి పని లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ జీవితంపై విరక్తి చెందిన వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్ళితే స్థానిక డీ బ్లాక్ లారీ ఆఫీస్ లో గుమస్తాగా పనిచేసిన నాగభూషణం శుక్రవారం సాయంత్రం కార్యాలయం గదిలో ఉరివేసుకొని మృతి చెందినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. మృతుడు గత 20 సంవత్సరాలుగా డీ బ్లాక్ లారీ అసోసియేషన్ కార్యాలయంలో పనిచేస్తున్నాడని, ఈ మధ్యకాలంలో పనులు దొరకక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడని, దీంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు అక్కడ వాళ్ళు చెబుతున్నారు. అయితే మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని, వాళ్ల పోషణకు సరిపడా డబ్బులు లేకపోవడంతో కొన్ని అప్పులు కూడా చేసినట్లు తెలిసింది. ఈ సంఘటన స్థలం కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నందున అక్కడ పోలీసులు వచ్చే శవ పంచానామ జరిగిన అనంతరం పోస్టుమార్టం కోసం ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఈనెల 16న టియుసిఐ భద్రాద్రి జిల్లా ప్రథమ మహాసభ విజయవంతం చేయండి

**ఎదులాపురం గోపాల్ రావు**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ ను జయప్రదం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు. శుక్రవారం జూలూరుపాడు మార్కెట్ యార్డ్ హమాలీ,వెంగన్న పాలెం గ్రామపంచాయతీ వర్కర్లను కలిసి ప్రచారం నిర్వహించారు.అనంతరం గోపాలరావు మాట్లాడుతూ హమాలీలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు.జూలూరుపాడు వ్యవసాయ మార్కెట్ పై కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ,ప్రభుత్వం హమాలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందన్నారు.గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పంచాయతీ కార్మికులకు నష్టంగా ఉన్న జీవో నెంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గోపాలరావు డిమాండ్ చేశారు. ఈనెల 16 న జిల్లా మహాసభలలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ఉద్యమ కార్యచరణను రూపొందించుకోనట్లు గోపాలరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి బానోత్ ధనవంతరావు, తంబర్ల లక్ష్మి, సోడె నరసింహారావు, బూరం నరసింహారావు, దొడ్డ ఉదయ్ కుమార్, కాలం ప్రశాంత్, తాటి నవీన్, కల్తీ సాయి, దబ్బా వెంకన్న, బొప్పిరెడ్డి వంశీ, శ్రీనివాసరావు, కాసిం, సునీత, గురవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ**





**ఇల్లందు, సూర్య(మేజర్ న్యూస్)-** ఇల్లందు మండలం రొంపేడు గ్రామం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్ లో, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను తనిఖీ చేసి సమస్యలను అడిగి స్వయంగా రాసుకున్నారు. ఈ తనిఖీలు భాగంగా తరగతి గదిలో విద్యార్థినీలతో మమేకమై విద్యార్థులు ఎలా చదువుతున్నారు.. టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు.. పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా..మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి.. మోనూ ఎలా ఉందని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థినిలు చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత శిఖరాలను అవరోధించాలని, వసతి గృహంలో కానీ పాఠశాలలో కానీ ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు.స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీకు వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టుపై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిత్యం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకోవటానికి అన్ని సదుపాయాలు కల్పించాలని, దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఇల్లందు తాసిల్దార్ రవికుమార్, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి గెలుపుకు విస్తృత ప్రచారం

**సర్వోత్తమ్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యాలని అభ్యర్థన**

**ప్రచారం చేస్తున్న బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రమేష్**





**జూలూరుపాడు,సూర్య(మేజర్‌న్యూస్)-** ఖమ్మం, నల్లగొండ, వరంగల్ నియోజకవర్గం ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ ఆధిక్యంతొ గెలిపించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ కోరారు.మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ శాసనమండలి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని,తెలంగాణలో బిజెపి అధికారంలో రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.అనంతరం జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో బిజెపి నాయకులు నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి ఉపాధ్యాయ సమస్యలపై అనేక పోరాటాలు చేసారని, పలు సమస్యలకు పరిష్కారం చూపారని, ఉపాధ్యా యులకు అనేక సమస్యలు పరిష్కారం జరగకుండా ఉన్నాయ న్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పులి సర్వోత్తమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయులను చిలుకూరి రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, బిజెపి జిల్లా నాయకులు తెల్లం నరసింహారావు, నున్నా రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, మండలకార్యదర్శి భూక్య రమేష్, సిరిపురపు గోపాలరావు, నర్వనేని కృష్ణ పాల్గొన్నారు.

## నేడు సద్గురు సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ జయంతి ఉత్సవాలు

**బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-** బంజారాల ఉద్ధరణకు శాఖాహారిగా, బ్రహ్మాచారిగా, సంఘసంస్కర్త గా, ఆద్యాత్మిక గురువుగా ఎన్నొ బోధనలతో బంజారాల మనోధైర్యాన్ని పెంచిన సద్గురు సంతు శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని శనివారం జరుపుకోవడం జరుగుతుందని, ఈ వేడుకల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని శుక్రవారం ప్రకటనలో లక్ష్మీదేవి పల్లి మండలం బిజెపి అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. దేశ హితంకోసం కష్టకాలంలో గోవుల సహకారంతో 'లదనీ' రవాణా వ్యవస్థను స్థాపించి, కొత్త కొత్త దారులు ఏర్పరచుకుంటు ఆహారధాన్యాలు, వాస్తు సామాగ్రిని ప్రజలకు, రాజులకు, ఆయుధాలను సైనికులను సమయానికి అందించి మన్ననలు పొందారని చెప్పారు. బంజారాలు దేశ నిర్మాణం, రక్షణ, పురోగతిలో చేసిన కృషి, సేవలు, త్యాగాలు, వారి ఆధ్యాత్మిక గురువుల ధార్మికత, వైవిద్యభరిత జీవనంలోని సంస్కృతి వారసత్వ సంపద గణనీయమైనది. అచంచల దేశ భక్తితో బంజారాలు ఆంగ్లేయుల అరాచకాలను తీవ్రంగా ప్రతిఘటించినందుకు వారిని క్రిమినల్ ట్రైబల్స్ చిత్రీకరించి, వారి జీవన ఆధారమైన లద్ణిని వ్యవస్థను ధ్వంసం చేసి, మాన, ప్రాణాలను హరించారు.ఇలాంటి తరుణంలో జగదాంబ మాత అనుగ్రహంతో శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారా జాతిలో 15 ఫిబ్రవరి, 1739లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని గుత్తిలో జన్మించారు. బంజారాల ఉద్ధరణకు శాఖాహారిగా, బ్రహ్మాచారి గా, సంఘసంస్కర్త గా, ఆద్యాత్మిక గురువుగా ఎన్నొ బోధనలతో బంజారాల మనోధైర్యాన్ని పెంచుతూ, సమాజంతొ పాటు ముఖ్యంగా బంజరాలలో, పరివర్తన, సంస్కరణకు తను ఒక ప్రయోగశాలగా మారి, బంజారాల ఉన్నతికి తన జీవితాన్ని జాతికి అంకితం చేసారు. త్యాగధనులైన శ్రీ సేవాలాల్ బంజారాల ఆరాధ్యదైవంగా సద్గురు సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ గా దేశంలోని 12 కోట్లు, విదేశాల లోని బంజారాలచే నిత్యం భోఘ్ భండారోతో పూజించ బడుతున్నాడు. వేల సంవత్సరాలుగా దాగి ఉన్న బంజారాల విశిష్టతను అక్టోబర్ 2024లో మహారాష్ట్రలోని పౌరదేవి లో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బంజారాల విశిష్టతను ప్రపంచానికి ప్రకటిస్తూ, సభలో హాథిరాం బావాజీ, సంత్ సేవాలాల్ మహారాజ్, రాంరావు మహారాజ్ వంటి ఆధ్యాత్మిక మహనీయుల సేవలను కొనియాడారు.సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, జయంతి ఫిబ్రవరి 15ని అధికారికంగా గుర్తించి ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా నిర్వహించాలని కోరారు. అదేవిధంగా ఫిబ్రవరి 17వ తారీఖున ఎదురుగడ్డలో నిర్వహించే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మహాశివరాత్రి జాతరసమీక్ష సమావేశం



వైరాసూర్యమేజర్ న్యూస్ః–
వైరా మండల పరిధిలోని స్నానాల లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో ఖమ్మం ఆర్ డి ఓ నరసింహారావు అధ్యక్షతన ఈ నెల 26 నుండి జరుగు మహాశివరాత్రి జాతర పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం పనులకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తో సమీక్ష సమావేశంనిర్వహించారు. భక్తుల కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారుల కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు.గత కార్యక్రమం లో వైరా ఎంపీడీవో సరస్వతి డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబు ఎస్ ఐ వంశీ కృష్ణ బాగ్యరాజ్ ఈఓ హరి చంద్రశేఖర్ ఎంపీవో జ్యోత్స్నదేవి పంచాయతీ కార్యదర్శి ఆర్.భారతి ఎక్స్రెన్ ఆర్టీసీ ఇరిగేషన్ వైద్య అధికారులు స్థానిక నాయకులు దొడ్డ పుల్లయ్య మల్లు రామకృష్ణ నూతి వెంకటేశ్వరరావు అడుసుమిల్లి గణేష్ పొట్లపల్లి నాగేశ్వరరావు మొగునూరి సత్యనారాయణ గిరగాని శ్రీనివాసరావు తలారి నరసింహారావు సంగేపు రామకృష్ణ సుల్తాన్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లిలో ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



చింతకాని సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పందిళ్ళపల్లి మున్నేరు పరివాహ ప్రాంతం శ్రీ గంగా గౌరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద శుక్రవారం శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. మున్నేరు పరివాహ ప్రాంతం గంగమ్మ తల్లి నామస్మరణతో మార్మోగింది. వేద పండితులు బోర్ర వాసుదేవా చార్యులు సమక్షంలో ముందుగా యాగ కార్యక్రమం భక్తుల సమక్షంలో వేదమంత్రాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజాక్ర తులను చింతకాయల నరేష్– శైలజ దంపతులు కొనసాగి ంచారు. అనంతరం విగ్రహ దాత చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు –స్వాతి దంపతులను వేద పండితులు ఆశీర్వదించారు. భక్తుల కోలాహం నడుమ విగ్రహ ప్రతిష్ట జై గంగమ్మ తల్లి నామస్మరణలతో వైభవంగా జరిగింది. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వత్సవాయి మంగారావు, గ్రామ పెద్దలు అలవాల జనార్ధన్ వత్సవాయి జానకి రాములు మంగు ప్రకాష్ లింగం కోటేశ్వరరావు, నంబూరి నాగేశ్వరరావు, బండ్ల రామయ్య కొల్లి నారాయణ ,గుండా సత్యనారాయణ లింగం ప్రభాకర్, మేకల ప్రసాదా వు లింగం వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## బూదాల మనోజ్ పై దాడి చేసిన నిందుతులను అరెస్ట్ చేసిన పోలీసులు: వైరా ఏసీపీ



చింతకాని సూర్య మేజర్ న్యూస్:
బూదాల మనోజ్ పై దాడి చేసిన నిందుతులను అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు. నాగుల వంచలోని పెట్రోల్ బంక్ లో జరిగిన ఘర్షణకు సంబంధించిన కేసు విచారణలో భాగంగా ఫిబ్రవరి 11 న చింతకాని పోలీస్ స్టేషన్ కు వచ్చిన తనపై అక్కడే ఉన్న గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయి అనే వ్యక్తులు స్టేషన్ ఆవరణలోనే దాడి చేశారని బోనకల్ గ్రామానికి చెందిన బూదాల మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయి అనే ఇద్దరు నిందుతులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చింతకాని పోలీసులు నిందుతులను అరెస్ట్ చేశారని వివరించారు. ఈవిషయమై ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా పూర్తి నిష్పక్షపాతంగా విచారణ కొనసాగుతుందని అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇలాంటి అనైతిక కార్యకలాపాలకు,చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని,.. చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు.

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

**– సృష్టిలో కంటి చూపుతోనే సర్వం, – శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి**

**– శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు**



ఖమ్మం సూర్యమేజర్ న్యూస్ః–
"సర్వేంద్రియానాం నయనం ప్రధానం" అని, కంటి చూపు లేకపోతే ఈ సృష్టి శూన్యమని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి అభిప్రాయపడ్డారు. అలాంటి చూపును పదిలంగా కాపాడుకోవాలని కోరారు. శ్రీ బాలాజీ ఫౌండేషన్ సారథ్యంలో, వాసన్ ఐ కేర్ సౌజన్యంతో శుక్రవారం ఖమ్మంలోని శ్రీ బాలాజీ కార్పోరేట్ ఆఫీసులో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య పరీక్షల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వయసు మీరు తున్న కొద్దీ కంటి చూపు మందగించడం సర్వసాధారణమన్నారు. 40 ఏళ్ళ వయసు దాటిన తర్వాత ఏడాదికి ఒకసారి కంటి వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని పేర్కొన్నారు. అలాగే చూపు మందగించ కుండా ఉండ టానికి "ఎ" విటమిన్ కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో 4 వందల పైచిలుకు మంది కంటి పరీక్షలు చేయించుకోగా వారికి, బీపీ, షుగర్ వంటి టెస్టులు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, ఆఫీసు, మార్కెటింగ్ సిబ్బందితో పాటు వాసన్ ఐ కేర్ సిబ్బంది అఫ్సర్, వెంకటేష్, గోపి చందు, తేజస్విని పాల్గొన్నారు.





## విశాలంగా వైరా మున్సిపాలిటీ రోడ్లు

**–కలెక్టర్ నిర్ణయాన్ని అభినందిస్తున్న ప్రజలు**





వైరా టౌన్(సూర్య న్యూస్):– స్థానిక మున్సిపాలిటీలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ,అదనపు కలెక్టర్ శ్రీజ ఆదేశాలతో మున్సి పల్ కమిషనర్ చింత వేణు రోడ్డు ఇరుపక్కల డ్రైనేజీలు దాటి ఏర్పాటు చేసుకున్న వ్యాపార ఆక్రమణలను గత రెండు రోజులుగా మున్సిపల్ సిబ్బందితో తొలగిస్తున్నారు. దీనితో రోడ్లు విశాలంగా కనిపించడంతో ప్రజలు అధికారుల తీర్చు ప్రశంసిస్తూ కలెక్టర్ నిర్ణయాం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఎందుకంటే మున్సిపాలిటీలో రోడ్లు రెండు పక్కల డ్రైనేజీ దాటి వ్యాపార సముదాయాలు పెట్టడం రేకులు నిర్మాణాలు చేపట్టడంతో రోడ్లు ఇరుకుగా ఉండి బాటసారులకు ఇబ్బందికరంగా ఉన్నాయి. శుక్రవారం రోడ్ల పక్కన ఉన్న ఆక్రములను రేకులను తొలగింపు కార్యక్రమాన్ని మున్సిపల్ సిబ్బంది కొనసాగిం చారు. ఈ ఆక్రమణ తొలగింపు కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ చింతా వేణు ప్రత్యేకంగా పరివేక్షిస్తూ సిబ్బందికి సూచనలు ఇస్తూ క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ చింత వేణు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా కలెక్టర్ అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు ఆక్రమణలు తొలగించడం జరిగిందని ,వ్యాపార నిర్వాహకులుకు కూడా రోడ్లు విశాలంగా ఉంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆయన తెలిపారు. రోడ్లను విశాలంగా ఉండే విధంగా చూసుకునేందుకు ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా చూడాలని అటు వ్యాపార సముదాయాలు ఇటు ట్రాఫిక్కు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటే ప్రజలు కూడా సంతోషంగా ఉంటారని తెలిపారు.

## అల్లీపురంలో ఉర్సు మహోత్సవం

సూర్య ప్రతినిధి ఖమ్మం
నగర శివారు అల్లీపురంలో కొలువై ఉన్న హజరత్ జాన్ పహడ్ దర్గా నందు శుక్రవారం నాడు ఘనంగా ఉరుసు మహోత్సవం జరిగింది. ఖమ్మం తోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కులమతాలకు అతీతంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దర్గా నందు కొలువై ఉన్న జానయ్య స్వామి సైదులు స్వామి నాగులు మీరా, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తదితరులను దర్శించుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## కులగణన,వర్గీకరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో పాల్గొన్న

**:– వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



వైరా టౌన్ (సూర్య న్యూస్ ):–
ఇటీవల జరిగిన కులగణన ఎస్సీ వర్గీకరణ అంశాలపై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించ ేందుకు కాంగ్రెస్ పార్టీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసింది.టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనరసింహ రెండు అంశాలపై పార్టీ శ్రేణులకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే కులగణన చేపట్టి బీసీ, ఎస్సీ మరియు మైనారిటీ కులాల లెక్కలు చాలా స్పష్టంగా దేశానికి రాష్ట్ర ప్రజలకు అందించిందని అలాంటి సాహోపెతమైన తీసుకొని ప్రజలకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందించాలని ఒక దృఢమైన సంకల్పాన్ని ముందుకు తిసుకొచ్చింది అలాంటి నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏళ్ల పరిపాలించిన కేసీఆర్ వారి బంట్రోతులు ఈనాడు కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకుంటుంటే కారు పార్టీ నాయకులు కారు కూతలు కుస్తున్నారు .బిఆర్ఎస్ నాయకులు తస్మాత్ జాగ్రత్త హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, ఖమ్మం సిటీ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్,వైరా పిసిసి సభ్యులు కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డ బొందయ్య,వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,ఏన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్,కారేపల్లి సింగరేణి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్,వైరా నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణప్రసాద్,వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పాల్గొన్నారు.



# సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతుల ఏర్పాట్లు....

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
## -స్టేడియం మరమ్మత్తులు, అదనపు సౌకర్యాలకు కోసం ప్రతిపాదనలు
## -సర్దార్ పటేల్ క్రీడా ప్రాంగణంను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**




క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సర్దార్ పటేల్ స్టేడియంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం ను సందర్శించారు. పటేల్ మైదానంలోని స్విమ్మింగ్ పూల్, షటిల్ బాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ శిక్షణ రోప్, జిమ్నాస్టిక్స్ హాల్, లాన్ టెన్నిస్ కోర్టు, ఆర్చరీ కేంద్రం, వాల్ బాల్ కోర్టు, ఓపెన్ జిమ్, నెట్ క్రికెట్ గ్రౌండ్, వ్యాయామ కేంద్రం, నడక మార్గం, ఇన్ డోర్ గేమ్, స్టేడియంలో అవుట్‌డోర్ ప్రాంతాలను కలియతిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రీడాకారులకు మెరుగైన క్రీడావసతులు కల్పించడంతో పాటు సర్దార్ పటేల్ స్టేడియంను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సౌక ర్యాల ఏర్పాటు, అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, క్రీడా వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. క్రీడా అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కలిపించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా చూసి చేపట్టాల్సిన మార్పులు చేర్పులను సూచించారు. ప్రమాణాలకు అనుగుణంగా క్రీడా ప్రాంగణంను తీర్చిదిద్దాలని, స్టేడియం స్థితిగతులపై మౌళిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. స్టేడియంలో ఫర్నీచర్, విద్యుత్ పరికరాలు, శానిటేషన్ విభాగం, గోడల ఎత్తు పెంపు, కనీస మరమ్మత్తులు తక్షణనమే పనులు చేసేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు. దానికి సంబంధించిన అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రీడాకారుల అవసరాలను గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే లైటింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిచూసుకోవాలని సూచించారు. అనంతరం పోటీ క్రీడలకు శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఇంకా ఏమీ సౌకర్యాలు కావాలని అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు పౌష్టికాహారం, పండ్లు ఇవ్వాలని, వారికి ట్రాక్ సూట్స్, స్పోర్ట్స్ షూ, అవసరమైన క్రీడా సామాగ్రి అందించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, కోచ్ మతీన్, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా వేమన శతక పద్య గళార్చన

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో వేమన శతక పద్య గళార్చన ముందస్తు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ, బి.మధుసూదన రాజు ,పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు.పద్య గళార్చన వివరాలతో కూడిన కరపత్రాన్ని శుక్రవారం ఆషా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆవిష్కరించారు.తెలుగు ప్రజలకు విలువైన కానుకగా శతకాన్ని రచించిన ప్రజాకవి వేమనకు,ఆ శతకాన్ని సమాజం గుర్తించేలా వెలుగులోకి తెచ్చిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ లకు నివాళి ఘటిస్తూ శతక పద్య గళార్చన విద్యార్థులచే నిర్వహింప చేస్తున్నట్లు వారు తెలిపారు. షుమారు 200 మంది విద్యార్థులు వేమన శతకాన్ని కంఠస్థం చేసి అందరూ ఒకేసారి సామూహిక పద్య పఠనం చేస్తారని వివరించారు.ఈ నెల 17న పద్య గళార్చన ఫిబ్రవరి 17 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఈ కార్యక్రమం ప్రారంభ మవుతుందని తెలిపారు.గార్లపాటి పాపాచలం,బొల్లేపల్లి సత్యనారాయణ రాజు స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఆషా స్వచ్ఛంద సంస్థ, లైవ్ స్వచ్ఛంద సేవా సంస్థ, సృజన సాహితీ సమాఖ్య,మండల విద్యాశాఖల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కరపత్ర ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమ ఆనంద్,చల్లగుళ్ళ నరసింహారావు, కమాల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో వ్యక్తి మృతి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 14 :** పట్టణంలో ముస్లిం సోదరుడు, వంట మేస్త్రి, వహీద్ శుక్రవారం ఉదయం గుండెపోటు అకస్మాత్తుగా మృతి చెందారు ఆతని మృతి పట్ల పట్టణ ముస్లిమ్ సోదరులు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని సంతాపం తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీల్లో సాయిస్ఫూర్తి విద్యార్థుల ప్రతిభ

## -హ్యాట్రిక్ విజయంతోపాటు సౌత్ జోన్ పోటీలకు ఎంపిక

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్.**



మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నికల్ విద్యార్థులు ఫిబ్రవరి నెల 11,12 తేదీల్లో రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలు జవహర్ లాల్ నెహ్రు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల రామంతపూర్ హైదరాబాద్ లో నిర్వహించటం జరిగింది. జిల్లా స్థాయిలోని పది(10)జిల్లాల నుంచి విజయం సాధించిన జట్లు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనడం జరిగింది. అయితే సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నికల్ విభాగం విద్యార్థులు గతంలో జిల్లా స్థాయిలో విజయం సాధించడం మరియు రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వడం విధితమే నేడు రాష్ట్రస్థాయిలో వాలీబాల్ ఫైనల్ లో అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల కోదాడపై విజయం సాధించి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దేశిరెడ్డి. రఘుపతి రెడ్డి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ ఊటుకూరి. శేషారత్నకుమారి మాట్లాడుతూ తమ కళాశాల పాలిటెక్నికల్ విభాగం విద్యార్థులు గత మూడు(3)సంవత్సరాల నుండి ఫైనల్ కు వెళ్లి రెండు(2)సంవత్సరాలు ప్రథమ స్థానం, ఒకసారి ద్వితీయ స్థానం సాధించడం జరిగిందని తెలియజేశారు. అంతేకాకుండా తమ కళాశాల విద్యార్థులు వచ్చే నెలలో జరిగే సౌత్ జోన్ క్రీడా పోటీలకు తెలంగాణ వాలీబాల్ టీం జట్టు తరఫున తమ కళాశాల విద్యార్థులు ముగ్గురు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయంగా చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ దాసరి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు క్రీడలతో పాటు దేశభక్తిని కూడా పెంపొందించుకోవాలని కోరారు. మరియు సౌత్ జోన్ క్రీడా పోటీలకు ఎంపికైన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఊటుకూరు. శేషారత్నకుమారి పాలిటెక్నిక్ కళాశాల హెచ్ ఓ ఎస్ లు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దేశిరెడ్డి. రఘుపతి రెడ్డి , డిపార్ట్‌మెంట్ ఫ్యాకల్టీ మెంబర్స్, సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

# ఆర్డీఓ కి వినతి పత్రం అందజేసిన టిఎస్ యుటిఎఫ్ సభ్యులు



**కల్లూరు ఫిబ్రవరి 14(సూర్య న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వేలో పాల్గొన్న ఎన్యుమ రేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అందవలసిన వేతనాలు అందలేదని వెంటనే అందజేయాలని ఆర్డీవో రాజేంద్రప్రసాద్ కు టీఎస్ యుటిఎఫ్ సభ్యులు శుక్రవారం ఆర్డీఓ కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులు సర్వేను విజయవంతంగా పూర్తి చేశారని, ప్రభుత్వ లక్ష్యాలకు తగిన విధంగా పనిచేసే సకాలంలో సర్వే పూర్తి చేశామని, కానీ ప్రభుత్వం ఇంతవరకు సర్వేలో పాల్గొన్న ఎన్యూమ రేటరులకు వేతనాలు ఇవ్వలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో సర్వేలో పాల్గొన్న సిబ్బందికి వేతనాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టి ఎస్ యూ టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి కె విజయకుమార్, కార్యదర్శులు వాంగ శ్రీనివాసరెడ్డి, గుర్రాల సుధీర్, వి అశోక్, తిరుపతమ్మ యన్నం నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత...

-భయాన్ని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలి

-వ్యాపారవేత్త ఆలోచనా ధోరణి మహిళలు అలవర్చుకోవాలి,-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-వ్యాపార నైపుణ్య శిక్షణా శిబిరాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలి

-గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్















**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రెండు రోజుల పాటు జిల్లాలోని 5 నియోజకవర్గాల గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి చిన్న తరహా వ్యాపారాల నైపుణ్యాభివృద్ధిపై స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు మధిర, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలకి సంబంధించి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహిళలకు ఆర్థిక బలం, ఆర్థిక స్వతంత్రత ఉంటేనే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు బాగుపడతాయని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు కూడా ఎదిగేందుకు నమ్మకం ముందు తరాలకు వస్తుందని అన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, ప్రారంభంలో మనకు వంద రకాల సందేహాలు, భయాలు ఉంటాయని వీటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు. వ్యాపారాలు ఒకే రోజు విజయవంతం కావని, వ్యాపారాలు నడపడంలో నేర్పు, ప్రణాళిక ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఏ వస్తువు అధికంగా వ్యాపారం అవుతుంది, ప్రస్తుతం ఉన్న మార్కెట్ పరిధిలో వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలి, మన లాభం మార్జిన్ ఎంత ఉంటుంది వంటివి ఆలోచించి అడుగు వేయాల్సి ఉంటుందని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో కష్టమర్ల ఆలోచనా సరళిని పరిశీలించి మన వ్యాపారాలు ఉండాలని అన్నారు. ఏ వస్తువుల విక్రయం వల్ల మనకు అధిక లాభం, వ్యాపారం అవుతుందో గమనించి జాగ్రత్తగా చేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపో తుంది అనే ఆలోచన ఉండవద్దని అన్నారు. చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక ఉదాహరణలు మన ముందు ఉన్నాయని అన్నారు. జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప దేశాలలో మన భారతదేశం ఒకటని, ఇందులో మతాలు, కులాలకు అతీతంగా మహిళలు కొంతమేర వెనుకబడి ఉన్నారని, సమాజంలో 50 శాతం ఉన్న జానాభా వర్క్ ఫోర్స్ లో రాణించకపోతే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మహిళలు సరైన అవకాశాలు లేక వెనకబడి ఉన్నారని, వారికి అవకాశాలు వస్తే అద్భుతంగా రాణించే క్షమత వారికి ఉందని అన్నారు. ఒక మహిళ అభివృద్ధి చెందితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందినట్లు అవుతుందని, ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీ ధైర్యానికి, మీకు, మేము అండగా ఉంటూ, మీకు కావల్సిన సహకారం అందిస్తామని అన్నారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏ.ఎల్.ఈ.ఏ.పి) స్కిల్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ అన్నపూర్ణ మాట్లాడుతూ, మహిళలకు ఉన్న అవకాశాల గురించి తెలుసుకొని పైకి ఎదగాలని అన్నారు. తల్లిగా పిల్లలను ఎలా జాగ్రత్తగా పెంచుతారో, అదే రీతిలో మన వ్యాపారాలను కూడా బాధ్యతాయుతంగా నిర్వర్తించి దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు దోహదపడాలని అన్నారు. మహిళలకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సంపూర్ణ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం గ్రామీణ వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, ఏ.ఎల్.ఈ.ఏ.పి. విజయవాడ రీజినల్ మేనేజర్ సునీత, ఐ.ఓ.ఎల్. ట్రైనర్ శివ నారాయణ, సి.హెచ్. రవీందర్, హైదరాబాద్ సేర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# విధుల నిర్వహణ సమర్ధవంతంగా చేపట్టాలి......

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించాలి

-కలెక్టరేట్లో నూతన చాంబర్ లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్




జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్


అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ


అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సమర్థవంతంగా విధుల నిర్వహణ చేస్తూ, నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆరు రెవిన్యూ విభాగ పర్యవేక్షకుల కోసం ఏర్పాటు చేసిన నూతన ఛాంబర్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కలెక్టరేట్ కు ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో వస్తారని, వారి పట్ల చిత్తశుద్ధితో పని చేస్తూ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని, అధికా రులు బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పని చేయాలని అన్నారు. ఒక దరఖాస్తు పరిష్కారం మన చేతిలో లేని పక్షంలో ఆ సమస్యకు ఎలా పరిష్కారం దొరుకుతుందో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఉద్యోగస్తులకు జిల్లా కలెక్టరేట్ లో అవసరమైన వసతులు ఒక్కొక్కటిగా కల్పించడం జరుగుతుందని అన్నారు. డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ స్టాఫ్ లోని 6 విభాగాల కోసం ఏర్పాటు చేసిన నూతన చాంబర్ లను సద్వినియోగం చేసుకుంటూ ఫైల్స్ క్లీన్ గా సెట్ అప్ చేసుకోవాలని అన్నారు. ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులను నిర్వహించాలని, అనవసరంగా ఒత్తిడికి గురవుతే మన పని తీరుపై ప్రభావం పడుతుందని, ఒత్తిడి లేకుండా పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. ఎన్. అరుణ, వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# అక్రమ మట్టి తోలకాలు నిర్వహిస్తున్న టిప్పర్ జెసిబి, ట్రాక్టర్‌లను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండలంలో గత కొంతకాలంగా అడ్డు ఆపు లేకుండా, విచ్చలవిడిగా ప్రభుత్వ భూములలో అక్రమార్కులు మట్టి తోలకాలు నిర్వహిస్తూన్నారు. అధికారులకు చిక్కకుండా రాత్రి పగలు అనే తేడా లేకుండా మట్టితోలకాలు నిర్వహిస్తున్న అక్రమ మట్టి తోలకాల నిర్వాహకులపై స్థానిక రెవెన్యూ అధికారులు కొరడా జులి పించారు. ఈ క్రమం లోనే మండల పరిధిలోని చలమప్ప గూడెం, తోటి పంపు గ్రామ శివారులలో జెసిబి లు పెట్టి టిప్పర్లలో మట్టిని తరలిస్తున్న వాహనాలను స్థానిక డిప్యూటీ తహసిల్దార్ వాణి కార్యాలయ సిబ్బంది, స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి లు మట్టి తవ్వుతున్న సంఘటన స్థలానికి చేరుకొని మట్టిని రవాణా చేస్తున్న వాహనాలను సీజ్ చేసి రెవిన్యూ కార్యాలయానికి తరలించారు. ఈ దిశలోనే మండలంలోని రెడ్యాలపాడు గ్రామ సమీపంలో ఉన్న మల్లెపూలు వాగు వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల ను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా డి టి వాణి మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి, ఇసుక తోలకాలు నిర్వహించినా ఎంతటి వారైనా ప్రభుత్వ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అపరిచితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి..

## –భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్...




**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** అపరిచితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణపరిధి లోని అయ్యప్ప కాలనీ, రెవెన్యూ కాలనీ ల ప్రజలు,నాయకుల తో భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ పి ముఖాముఖి మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో అక్కడక్కడ దొంగతనాలు జరుగుతున్నాయని వాటిని నియంత్రించాలంటే కాలనీలలో కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా సిసి కెమెరాలు ప్రతి వీధి కార్నర్లల వద్ద ఏర్పాటు చేసుకొవాలని వారికి ఆయన సూచించారు. అలాగేఅపరిచితులు వేరే ప్రాంతాల నుండి వచ్చిన వ్యక్తులు కనిపిస్తే పోలీసు లకు సమాచారం అందించాలని, దొంగతనాల నియంత్రణలో అందరి సహాయ సహకారాలు అందించాలన్నారు. సైబర్ నేరముల గురించి గంజాయి ఇతర త్రా మారక ద్రవ్యాల గురించి సమావేశంలోవారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ సీఐ బరకపాటి రమేష్, పోలీస్ సిబ్బంది, అయ్యప్ప కాలనీ, రెవెన్యూ కాలనీవాసులు, పాల్గొన్నారు.

# కులగణ సర్వేలో మున్నూరు కాపు జనాభా తప్పుడు లెక్క

## –ప్రభుత్వం రీ సర్వే నిర్వహించాలి.

## –హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభ ను విజయవంతం చేయాలి.

## –ఈనెల 17న కలెక్టరేట్ ప్రజావాణిలో వినతులు అందజేయాలి




**ఖమ్మం (సూర్య బ్యూరో):** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో 22 శాతం ఉన్న మున్నూరుకాపు కుల జనాభాను మూడున్నర శాతం తక్కువగా చూపించడాన్ని అసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు తప్పుబట్టారు.శుక్రవారం ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఈసందర్భంగా వారు మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల పైచిలుగా ఉన్న తమను సర్వేలో 14 లక్షలని తక్కువగా చూపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో 28లక్షలని,ప్రస్తుత ప్రభుత్వం 13 లక్షలని చూపించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు .ప్రభుత్వం తక్షణమే రీ సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సర్వేను వ్యతిరేకిస్తూ త్వరలో హైద్రాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్ లో 10 లక్షల జనాభతో రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే బహిరంగ సభను మున్నూరుకాపు లు విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం రీ సర్వే నిర్వహించాలని ఈనెల 17న ఆయా జిల్లా కలెక్టరేట్ లలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు.జనాభా లెక్కలో తక్కువచేసి తమను చూపంచడం వల్ల రిజర్వేషన్ ప్రతీపాదికన అందించే సంక్షేమ ఫలాలు, ఉద్యోగాలు,రాజకీయ పార్టీల సీట్ల కేటాయింపులో తమకు తీవ్ర అన్యాయం జరుగనుందని ఆవేదన వ్యక్తంచేశారు.స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళైన ఇప్పటికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం లో పొందుపరిచిన రిజర్వేషన్ల ప్రాతిపదిక నేటికి ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనార్టీ ఆర్థికంగా వెనుకబడినటువంటి బడుగు బలహీన వర్గాల ప్రజలకు వారి సంక్షేమ ఫలాలు దూరమవ్వడం బాధాకరం అన్నారు.రిజర్వేషన్ లో మాసంఖ్యను తగ్గించి, మా మాత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చేసిన ప్రభుత్వానికి భవిష్యత్ లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్, మున్నారుకాపు ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు మేకల బిక్షమయ్య,పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ మారిశెట్టి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మానుకోట సత్యనారాయణ (మాధురి మధు) తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడలలో సత్తా చాటిన ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థిని, విద్యార్థులు





**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** ఈనెల 11,12వ తేదీలలో రాష్ట్రస్థాయి క్రీడలు హైదరాబాదు లో రామంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో నిర్వహించారు. దీనిలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రభుత్వ పాలిటెక్నిక్ క్రీడాకారులు పాల్గొన్నారు. అందు లోనూ స్పోర్ట్స్ లో రాష్ట్ర స్థాయి క్రీడలలో 100 మెట్ల పరుగు పందెం మొదటి స్థానంలో, 200 మీటర్ల పరుగు పందెం మొదటి స్థానంలో, 400 మీటర్ల పరుగు పందెం మొదటి స్థానంలో, లాంగ్ జంప్ మొదటి స్థానం, డిస్కస్ త్రో ద్వితీయ స్థానం, 4ఐ100 మీటర్ల రిలే ద్వితీయ స్థానం, బ్యాట్మెంటన్ డబుల్స్ బాయ్స్ సెక్షన్ ద్వితీయ స్థానం, బ్యాట్మెంటన్ సింగిల్స్ బాయ్స్ సెక్షన్, తృతీయ స్థానం షార్ట్ పుట్ బాయ్స్ సెక్షన్, మొదటి స్థానం బ్యాడ్మింటన్ గర్ల్స్, ద్వితీయ స్థానంలో రాష్ట్ర స్థాయి క్రీడలలో విద్యార్థిని విద్యార్థులు బహుమతులను కైవసం చేసుకున్నారు.అథ్లెటిక్స్ విభాగం లో ఓరల్ ఛాంపియన్షిప్ ను జే .దీక్షిత్ అందుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణారావును ప్రిన్సిపాల్ బి .శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. విద్యార్థిని, విద్యార్థులను, పిడి లను హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్స్, స్టాఫ్ అభినందించారు.

# మొండి వర్రె కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా షేక్ షాకీర్ పాషా ఎన్నిక..





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –** మండలంలోని పలు గ్రామ శాఖలలో స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పర్యవేక్షణలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీలు సరవేగంగా నిర్వహించారు. ఈ క్రమంలోనే మండల పరిధిలోని మొండివర్రె గ్రామ శాఖ కమిటీ లను శుక్రవారం నిర్వహించగా మొండి వర్రె కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా షేక్ షాకీర్ పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలోనే ఉపాధ్యక్షులుగా కుంట రాజశేఖర్, కార్యదర్శిగా కాశిని నాగేంద్ర ను గ్రామ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నూతన కమిటీని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మండల నాయకులు కోటగిరి సత్యంబాబు, ఎర్ర గొర్ల రాదయ్య, చిన్నశెట్టి యుగంధర్, దిశ కమిటీ జిల్లా సభ్యురాలు సొంగా ఏసుమణి, తదితరులు పాల్గొన్నారు.

# మేరమ్మ తల్లి గుడి నిర్మాణానికి స్థలం విరాళం!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్** సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఇరబోయన మదారు దంపతులు కామేపల్లి మండల కేంద్రంలో గల వారి స్థలాన్ని సేవాలాల్ మెరమ్మ తల్లి దేవాలయం నిర్మించుటకు దానం గా ముందుకు వచ్చి గ్రామ ప్రజలకు చెప్పడమైనది అందులో భాగంగా గ్రామ పెద్దలు అందరూ కలసి స్టల పరిశీలన చేసి అందరికీ ఆమోదయోగ్య మైనదిగా నిర్ణంచి పూజాకర్య క్రమం చేపట్టడమైనది అందులో భాగంగా స్థల దాతను సన్మానించచడమైనది అనంతరం గ్రామ పెద్దలు బాగం రంగారావు గారు అజ్మీరా రాందాస్ నాయక్ ఝర్పల రామారావు నాయక్ అజ్మీరా హరి నాయక్ భూక్యా శ్రీను నాయక్ భూక్యా సీతారాం నాయక్ అజ్మీరా లక్ష్మణ్ నాయక్ భాన్సి నాయక్ గుగులోత్ రాందాస్ నాయక్ అజ్మీరా చిన్న నాయక్ సుమారుగా 30 మంది గిరిజన లంబాడి నాయకులు పా ల్గొన్నారు.